# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 251 | హైదరాబాద్ | శనివారం | 25- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


## బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

### హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బ్జడెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ ప్రక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతరామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్

మిగతా 2లో..

## తెలంగాణలో ముగిసిన గ్రామ సభలు

- నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం
- రైతుభరోసాకు నిధులు సమీకరణ



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామ/ వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు

మిగతా 2లో...

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి



- తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక
- మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సీఎం రేవంత్ విజ్ఞప్తి

**హైదరాబాద్,జనవరి 24ప్రజాక్షేత్రం:**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6:

మిగతా 2లో..

## కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..కెసిఆరే సిఎం
- సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల,జనవరి 24ప్రజాక్షేత్రం**

కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు.కాంగ్రెస్ అబద్ధసే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల

మిగతా 2లో..

## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ

- నియంత్రణకు ముసాయిదా బిల్లు
- ప్రభుత్వానికి సమర్పించిన ఆకునూరి మురళి

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం**

తెలంగాణలో ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణపై ముసాయిదా బిల్లు సిద్ధమైంది. ఈ మేరకు ముసాయిదా బిల్లును విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఫీజుల నియంత్రణ కమిషన్ ఏర్పాటుకు విద్యా కమిషన్ సిఫార్సు చేసినట్టు సమాచారం. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ట్యూషన్ ఫీజులు తల్లిదండ్రులను బెంబేలెత్తిస్తు న్నాయి. ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం, యాజమాన్యాలు ఏటా సగటున


మిగతా 2లో..




## దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం


- తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం
- కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి
- అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి

2లో



## కిడ్నీ రాకెట్ కేసు సిఐడికి అప్పగింత

- ఎవకవరినీ ఉపేక్షించేది లేదన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్,జనవరి 24ప్రజాక్షేత్రం**

కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందన్న మంత్రి పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో

2లో..

# ముగిసిన సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగిసింది. రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా సాగిన ఆయన పర్యటన విజయవంతమైంది. దుబాయ్ మీదుగా శుక్రవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ ప్రశంసించారు. కాగా, దావోస్‌లో వివిధ సంస్థలతో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తాజా ఒప్పందాలతో సరికొత్త రికార్డు సృష్టించగా.. దాదాపుగా 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బృందం భారీగా పెట్టుబడులు సమీకరించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డులు నెలకొల్పింది. మొత్తం రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు సాగగా.. గతంతో పోలిస్తే ఈసారి మూడింతలకు మించి ఇన్వెస్ట్‌మెంట్స్ సమీకరించింది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది.

**ప్రముఖ సంస్థల పెట్టుబడుల వివరాలివే..**

అమెజాన్ వెబ్ సర్వీసెస్ - రూ.60 వేల కోట్లు



మేఘా ఇంజినీరింగ్ సంస్థ - రూ.15 వేల కోట్లు
హెచ్‌సీఎల్ సంస్థ - రూ.10 వేల కోట్లు

జేఎస్‌డబ్ల్యూ - రూ.800 కోట్లు, విప్రో - రూ.750 కోట్లు
రూ.500 కోట్లతో స్కైరూట్ ఏరో స్పేస్ తయారీ, పరీక్షా కేంద్రం
టిల్మాన్ గ్లోబల్ హెూల్డింగ్స్ రూ.15 వేల కోట్ల ప్రాజెక్టులకు ఒప్పందం.
రూ.5 వేల కోట్ల పెట్టుబడికి అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ ఒప్పందం.
రూ.7 వేల కోట్ల పెట్టుబడికి మైత్రా గ్రూప్ ఎంవోయూ.
అక్షత్ గ్రీన్ టెక్ - రూ.7 వేల కోట్లు
బ్లాక్ స్టోన్ - రూ.4,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి.

వీటితో పాటు ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ సంస్థలు తమ ప్రాంగణాలను పెద్దఎత్తున విస్తరించనున్నట్లు ప్రకటించాయి. ఎక్లాట్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ నూతన ప్రాంగణాన్ని నెలకొల్పనుండగా.. సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్ సంయుక్తంగా ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఆయా సంస్థల ద్వారా రాష్ట్రంలో 25,800 ఉద్యోగాలు రానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కాగా.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది.

## తెలంగాణలో ముగిసిన గ్రామసభలు

మెదటిపేజీ తరువాయి

3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఇకపోతే రైతు భరోసా లెక్క తేలింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్?కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు రెడీ చేసుకున్నది. ఇప్పటికే రూ.10 వేల కోట్ల మేర సేకరించింది. ఇందులో రైతు భరోసాకు అవసరమైన రూ.8,900 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ఏకకాలంలో కాకుండా ఎప్పటిలాగే విడతల వారీగా రైతు భరోసాను ప్రభుత్వం జమ చేయనుంది. ఎకరాకు రూ.6 వేల చొప్పున కోటి 49 లక్షల ఎకరాలకు ఇస్తే రూ.8,900 కోట్లు అవుతున్నది. గతంతో పోలిస్తే ఇది దాదాపు రూ.1,500 కోట్లు ఎక్కువ. ఏయే గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూముల డిజిటల్ బ్లాకింగ్ పూర్తయిందో, ఆ గ్రామాల్లో ఎకరా వరకు భూములున్న రైతులకు ఈ నెల 26న పెట్టుబడి సాయం అందనుంది. ఇలా విడతల వారీగా పూర్తి స్థాయిలో నిధులను 15 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అయితే టీజీబీలో ఏపీజీవీబీ విలీనం నేపథ్యంలో ఆయా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు పెట్టుబడి సాయం జమ చేస్తే టెక్నికల్?సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఒకవేళ ఈ నెల 25 కల్లా ఆ బ్యాంకు నుంచి క్లారిటీ వస్తే ఆ మరుసటి రోజు యథావిధిగా నిధులు జమ చేస్తామని, లేదంటే ఆ ఖాతాదారులకు తర్వాత జమ చేస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రాళ్లు, రప్పలు, కొండలు, వెంచర్లు, హైవేలు, ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్న భూముల లెక్క తేల్చారు. ఇలాంటివి 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్టు గుర్తించారు. గ్రామ సభలు నిర్వహించి, ఆ భూముల సర్వే నెంబర్లను ఆన్‌లైన్?లో బ్లాక్‌చేస్తున్నారు.

## కిడ్నీ రాకెట్ కేసు సిఐడికి అప్పగింత

మెదటిపేజీ తరువాయి

విచారణ చేపట్టాలని, ఈ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి హెచ్చరించారు. ఈ కేసులో ఇప్పటికే 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో అలకానంద ఆస్పత్రి చైర్మన్ సుమంత్, మరో వ్యక్తి గోపి ఉన్నారు. మిగతా నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఆరు నెలలుగా అలకానంద ఆస్పత్రి కేంద్రంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నట్లు విచారణలో తేలింది. ఒక్కో శస్త్ర చికిత్సకు రూ. 50 లక్షలు వసూలు చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

మెదటిపేజీ తరువాయి

ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృద్ధి మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్లుగా ఇదే పద్ధతిని అనురిస్తున్నారు. బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది - పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బ్జడెట్లోని ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

## దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

కరీంనగర్,జనవరి 24ప్రజాక్షేత్రం

ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్ లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

## పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్

**- జయంతి వేడుకల్లో మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,జనవరి 24ప్రజాక్షేత్రం

భారతరత్న కర్పూరి ఠాకూర్.. పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి, పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. తర్వాత బీజేపీ-2025 డైరీని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. సోషలిస్టు నాయకుడిగా విద్యార్థి దశలోనే కర్పూరి అనేక పోరాటాలకు రూపకల్పన చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. బిహార్‌కు విద్యాశాఖ మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.దేశ వ్యాప్తంగా



భాజపా అధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థి దశలోనే ఆయన అనేక పోరాటాలకు రూపకల్పన చేశారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు. బిహార్ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించిన ఆయన.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ఓబీసీల అభ్యున్నతి కోసం కర్పూరి ఠాకూర్ విశేషమైన సేవలు అందించారు. పార్టీలకు అతీతంగా జన నాయకుడిగా కర్పూరి ఠాకూర్ పేరు తెచ్చుకున్నారు' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ

మెదటిపేజీ తరువాయి

10-15 శాతం పెంచుకుంటూ పోతుండటంతో ప్రధానంగా చిరుద్యోగులు, మధ్య తరగతి కుటుంబాలకు పెను భారంగా మారాయి. జీవో 91 ప్రకారం కలెక్టర్లు ఛైర్మన్‌గా ఉండే జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ (డీఎఫ్ఆర్‌సీ)లకు నియంత్రించే అధికారం ఉందని గతంలో భావించే వారు. అయితే డీఎఫ్ ఆర్‌సీలకు ఆ అధికారం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కమిటీలకు మాత్రమే అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు 2016 సెప్టెంబరు 19న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఫీజుల నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లు తయారీ బాధ్యతను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి అప్పగించింది. ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులకు టీఏఎఫ్ ఆర్‌సీ ఉన్నట్లుగానే రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో ఒక కమిటీని నియమిం చాలని, దానికి హైకోర్టు విశ్రాంత జడ్జి ఛైర్మన్‌గా ఉండేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని తెలంగాణ విద్యా కమిషన్‌కు హైదరాబాద్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్(హెచ్ఎస్‌పీఏ) విన్నవించింది. ఈ మేరకు సంఘం సంయుక్త కార్యదర్శి వెంకట్, ఇతర ప్రతినిధులు ఇటీవల కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యుడు ఆచార్య పీఎల్ విశ్వేశ్వర్‌రావులకు వినతిపత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం ఫీజులను పెంచుకోవడం కాకుండా ఇంజినీరింగ్ కళాశాలల తరహాలో మూడేళ్లకోసారి ఆడిట్ నివేదికలను పరిశీలించి మాత్రమే పెంపును నిర్ణయించాలని కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా 2009 నుంచి ఫీజుల నియంత్రణపై వచ్చిన జీవోలు, ఆదేశాలు, హైకోర్టు కార్యకలాపాలు తదితర వాటితో కూడిన పుస్తకాన్ని అందజేశారు.

## తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

మెదటిపేజీ తరువాయి

ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

మెదటిపేజీ తరువాయి

వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్ల గ్రామాలు పట్టణాలు వృద్ధి సాధించాయన్నారు. దేశంలో 3 శాతం కన్నా తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు స్వచ్ఛతలో 30 శాతం అవార్డులు వచ్చాయన్నారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యపడిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఆడ బిడ్డలు నీటికోసం బిందెలు, కుండలతో రోడ్డెక్కలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం క్రైమ్ రేట్ పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, గాలి మోటార్లలో తిరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కోటి 67 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం క్రింద ఇచ్చే రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పారర్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డీఎంఈగా డాక్టర్ ఎ.నరేంద్రకుమార్

**- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,ప్రజాక్షేత్రం



తెలంగాణ వైద్య విద్యా సంచాలకుడిగా (డీఎంఈ)గా డాక్టర్ ఎ.నరేంద్ర కుమార్ నియమితులయ్యారు. 2014 నుంచి ఇప్పటివరకు ఇంఛార్జి డీఎంఈలే ఉండగా.. రాష్ట్రంలో తొలి రెగ్యులర్ డీఎంఈగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్, అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. ఉస్మానియా వైద్య కళాశాల, గాంధీ వైద్య కళాశాల, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీయ వైద్య కళాశాల (వరంగల్)లో చిన్నపిల్లల సర్జన్‌గా, వైద్య బోధకుడిగా సేవలందించిన ఆయన.. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. డీఎంఈగా నియమితులైన నరేంద్ర కుమార్‌కు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అభినందనలు తెలిపింది. ఆయన సారథ్యంలో తెలంగాణ వైద్య విద్య కొత్త శిఖరాలను చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసింది. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరెక్టర్‌గా పదోన్నతిపై వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత 2024 మార్చి 14న ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తర్వాత ఏర్పడిన తెలంగాణలో దాదాపు 31ఏళ్ల పాటు వైద్యరంగంలో విశేష సేవలందించిన నరేంద్ర కుమార్.. పలు అరుదైన శస్త్రచికిత్సలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2022-23 ఏడాదికి గాను దక్షిణ భారత దేశంలోని అగ్రశేణి వైద్యుల జాబితా (ఇండియా టుడే సర్వే)లోనూ ఆయనకు చోటు దక్కింది. ఈ గుర్తింపు సాధించిన ఏకైక తెలంగాణ ప్రభుత్వ వైద్యుడు ఆయనే కావడం విశేషం. 2022లో ఆయన తెలంగాణ సాంస్కృతిక శాఖ నుంచి ఎన్టీఆర్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. పలు సందర్భాల్లో తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రాలను సైతం స్వీకరించారు. 2023లో ఆయనకు ఐఏపీఎస్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జన్స్) ఓరియేషన్ పురస్కారం లభించింది. అలాగే, గతేడాది మార్చిలో రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక పురస్కారాన్ని సైతం అందుకున్నారు.

## విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ రంగంలో రాణించాలి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 24( ప్రజాక్షేత్రం):**

టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా డిజిటల్ మార్కెటింగ్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రపంచీకరణ నేపథ్యంలో పోటీని తట్టుకుని విద్యార్థులంతా రాణించాలని టెక్స్ అకాడమీ సంస్థ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ కోరారు. శుక్రవారం అవంతీ పీజీ కళాశాలలో ఎంబీఏ విద్యార్థుల కు డిజిటల్ మార్కెటింగ్ పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధి కల్పించే కోర్సులను ఎంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. టెక్స్ అకాడమీ. డిజిటల్ మార్కెటింగ్ ట్రైనర్ వివేక్ మాదేశ్వరన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నోవిజయాలు సాధించవచ్చున్నారు.ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యం కొత్తవిషయాలను నేర్చుకుంటూ ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్





**నారాయణపురం,జనవరి 24 (ప్రజా క్షేత్రం)**

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వెంకంబాయి తండా గ్రామ పంచాయతీ కబడ్డీ పోటీలకు సిద్ధమవుతున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తూ గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని వెంకంబావి తండా కబడ్డీ టీమ్ కి టీ-షర్ట్స్ దాతలుగా నిలిచిన వెంకంబావితండా మాజీ సర్పంచ్ పానుగోతు పాండు రంగా నాయక్ మరియు వారి కుమారుడు పానుగోతు తరుణ్ నాయక్.అనంతరం మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్ మాట్లాడుతూ యువత శారీరక దృఢత్వంతో జీవించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని యువతలో పోటీ తత్వం కలిగి ఉండాలని దానికోసం నిరంతరం యువతను ప్రోత్సహిస్తాను అని క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి లోని ఏకశీల ఇంటర్నేషనల్ స్కూల్లో" అలా ఏకశిలలో స్పోర్ట్స్"కార్యక్రమం నిర్వహణ




**ఎర్రవల్లి,జనవరి 24(ప్రజాక్షేత్రం):**

జోగులాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఏకాశీల ఇంటర్నేషనల్ స్కూల్ లో అలా ఏకాశీలలో స్పోర్ట్స్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులకు అట పోటీలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు స్కూల్ ఇంచార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మసభలను జయప్రదం చేయండి

**గట్టుపల్,జనవరి 24(ప్రజాక్షేత్రం):**




జనవరి 26 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సిపిఎం నల్గొండ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బండ శ్రీశైలం గట్టుప్పల్ మండల కేంద్రంలోని మహాసభల పోస్టల్ విడుదల కార్యక్రమంలో పాల్గొని కష్టజీవుల పక్షాన రైతుల పక్షాన ప్రజా సమస్యలపై గల మెత్తే సిపిఎం పార్టీ అని శ్రీశైలమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కట్టుకున్న టౌన్ కార్యదర్శులు కర్నాటి సుధాకర్,పెద్దగాని నరసింహ, కర్నాటి వెంకటేశం, సపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాస్ మూసుకో బుచ్చిరెడ్డి, బండారు కృష్ణయ్య, వల్లూరి శ్రీశైలం కక్కునూరు నగేష్ కర్నాటి, యాదయ్య బండారి,కృష్ణయ్య జీ విశ్వనాథ,చారితదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ విద్యను మెరుగుపరచడానికి సమూల మార్పులు తీసుకొస్తాం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- మండలానికి నాలుగు పాఠశాలల చొప్పున 27 పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక
- ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా ఉన్నాయనే నమ్మకం కలిగించాలి
- నల్గొండ యాదాద్రి జిల్లాల విద్యాశాఖ అధికారులతో సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు,జనవరి 24(ప్రజాక్షేత్రం):**

మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యను పటిష్ట పరచడానికి తీసుకోవలసిన చర్యలు చేపట్టాల్సిన పనులపై ఈరోజు మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నల్గొండ యాదాద్రి జిల్లాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఓవరాల్ గా ప్రభుత్వ విద్య కుంటుపడిందని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పడిపోతుండడం బాధాకరమన్నారు... ప్రభుత్వ పాఠశాలను పటిష్టపరచడానికి మొదటి ప్రాధాన్యతగా ప్రతి మండలంలో నాలుగు పాఠశాలల చొప్పున నియోజకవర్గ వ్యాప్తంగా 27 పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు... ఇప్పుడున్న తరగతి గదుల నిర్మాణం పాత పద్ధతిలోనే ఉన్నదని... ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం, బాత్రూమ్స్, క్రీడలు ఆడుకోవడానికి సరిపడా మంచి ఆటస్థలం, ఇండోర్ గేమ్స్ ఆడటానికి కావాల్సిన సదుపాయాలు,భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య పెరిగితే వాటికి అనుగుణంగా తరగతి గదులు నిర్మించుకునేలా డిజైన్ రూపొందించి అభివృద్ధి చేస్తామన్నారు... ప్రతి మండల కేంద్రంలో అభివృద్ధి చేసే ఈ ప్రభుత్వ పాఠశాలల్లో 1000 మంది విద్యార్థులు చదువుకునేలా మండలంలోని ఇతర క్లస్టర్లలో అభివృద్ధి చేసే పాఠశాలలో 500 మంది విద్యను అభ్యసించేలా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు... ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా ఉన్నాయి అనే నమ్మకం కలిగించే విధంగా అభివృద్ధి పరిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు మునుగోడు మోడల్ విద్యగా ఈ ప్రభుత్వ పాఠశాలల నిర్మాణం జరుగుతుందని, వీటి అభివృద్ధి కోసం విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో కావాల్సిన అవసరాలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు ప్రభుత్వ పాఠశాల విద్యను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారుఈ సమావేశంలో నల్గొండ జిల్లా డి ఈ ఓ బిక్షపతి, యాదాద్రి జిల్లా డీఈవో సత్యనారాయణ,ఎంఈవోలు పాల్గొన్నారు.


## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేఇస్తాము

- సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ
- తహసీల్దార్ విజయ్ కుమార్ వెల్లడి.

**బంట్వారం జనవరి 24(ప్రజాక్షేత్రం):**



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తహసిల్దారు విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొప్పునారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.సందర్భంగా తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్



కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న, గ్రామ సభలో చదివి వినిపించిన జాబితాలో మీ పేర్లు లేకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు. కాగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి యశ్వంత్,రెవెన్యూ సిబంది, హర్షద్ హైమద్, ఎంఈఓ మచెందర్, టెక్నికల్ అసిస్టెంట్ హనుమంత్, మాజీ ఎంపీపీ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ భక్కయ,మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, యేసప్ప, మాజీ ఉప సర్పంచ్ మైపల్ యాదవ్, అజయ్, ఇందిరమ్మ కమ్యూటి సభ్యులు.. బంగారు కిష్టప్ప, నన్నెసబ్, మహేందర్ గౌడ్, నగప్ప.ఆశ వర్కర్లు, కాంగ్రెస్పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలి

**నిజామాబాద్, జనవరి 24(ప్రజాక్షేత్రం):**




ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉన్న నిజామాబాద్ విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షల ను ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అధ్యక్షురాలు అనిత పూల దండలు వేసి ప్రారంభించారు.దీక్షను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ... పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నటువంటి ఆర్టిజన్స్ నీ వెంటనే కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వము ఆర్టిజన్స్ ని రెగ్యులర్ చేస్తామని చెప్పి రెగ్యులర్ చేయలేదు ఆర్టిజన్స్‌కి మోసం చేసింది ఆర్టిజన్స్ ని విద్యార్హతలను బట్టి కన్వెన్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికే అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఉపముఖ్యమంత్రికి ఆర్టిజెన్సీ కన్వర్షన్ చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది కనుక ఈ ప్రభుత్వము ఆర్టిజన్స్ విద్యుత్ సంస్థలలో గత 15, 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్నారు వీరిని కన్వెన్షన్ చేసి వారి న్యాయమైన కోరికల్ని నెరవేర్చే విధంగా ప్రభుత్వం ఆలోచించి వారిని కన్వెన్షన్ చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత జిల్లా కమిటీ సభ్యురాలు మాధవి,జేఏసీ కన్వీనర్ బట్టు గంగాధర్,రవి కిరణ్,మురళి, థామస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



- శివన్నగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్
- మండల విద్యాధికారికి ఘన సన్మానం

**కొండాపూర్,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేల గ్రామసభలు ఎంతో దోహదపడతాయనికొండాపూర్ మండల విద్యాధికారి శివన్న గూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభను ప్రారంభించి మండల విద్యాధికారి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడం కొరకు ప్రభుత్వం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తుంది అని,ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎవరైనా కొత్త రేషన్ కార్డుల, రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకోకుండా ఉంటే ఇప్పుడూ ఈ గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిల్లా నాయక్, నాగరాజు,టిఆర్ఎస్ నాయకులు పాల్గొని గ్రామసభను విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు శ్రీకాంత్ తెలిపారు.ఇందులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్వర్తి పంచాయతీకి కంప్యూటర్ బహుకరణ



**వలిగొండ జనవరి 24 ప్రజాక్షేత్రం**

వలిగొండ మండల పరిధిలోని వెల్బర్తి గ్రామానికి చెందిన అమెరికాలో స్థిరపడిన శైలోజు దుర్గాప్రసాద్ కవిత 63 వేల రూపాయలు విలువగల కంప్యూటర్ మరియు ప్రింటర్లను ఆయన అన్నయ్య శిలోజు ఆంజనేయులు ఎంపీడీవో సెక్రెటరీ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి కంప్యూటర్ సౌకర్యం లేని విషయాన్ని మా తమ్ముడు దుర్గాప్రసాద్ కు సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి ఈ కంప్యూటర్నునీ అందజేశారు

## సర్వేల్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన గ్రామసభ



**నారాయణపురం,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన గ్రామ సభ ఎంపీ ఓ నరసింహా రావు, నారాయణపురం మండలం స్పెషల్ ఆఫీసర్ జయ శ్రీ, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ నరసింహా రావు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ బి.చంద్రశేఖర్,ఏఈఓ ఎస్ నవ్య,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, కరోబర్ భాస్కర ఈశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబీర్ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కిరణ్ రెడ్డి



**వలిగొండ,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాకకు చెందిన చలిచీమల కృష్ణ కూతురు రెండు నెలల చిన్నారి అనారోగ్యంతో శుక్రవారం రోజున చనిపోవడంతో అదే గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భీమనబోయిన బిక్షపతి,జడిగే బిక్షపతి, జక్కుల శంకరయ్య, మొగిలిపాక రమేష్,వెలిసొజు విష్ణు చారి,జడిగే సత్య రాములు, ఉక్కుర్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శనివారం 25 జనవరి 2025

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్, చిరంజీవి ప్యాకేజ్ స్టార్లు

- స్టీల్ ప్లాంట్ కు రూ.11 వేల కోట్లు అని, రూ. 11లు అయిన ఇచ్చారా?
- చంద్రబాబుని జైల్లో పెట్టి పవన్ కళ్యాణ్‌ని సీఎం చేయాలని బిజెపి కుట్ర
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్



**విశాఖపట్నం,జనవరి 24(ప్రజాక్షేత్రం):**

స్టీల్ ప్లాంట్ కు రూ 11 వేల కోట్లు ప్రకటించారని రూ.11లు అయిన ఇచ్చారా అని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, చిరంజీవి ప్యాకేజ్ స్టార్ లు అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ ప్రశ్నించారు.శుక్రవారం మధ్యాహ్నం హెూటల్ మేఘాలయ పక్కన తన కార్యాలయంలో కేఏ పాల్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ వలన రాష్ట్రం నాశనం అవుతుందని ముందే చెప్పానని తెలిపారు. వారికి పదవులే ముఖ్యం అని రాష్ట్ర భవిష్యత్తు కాదని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా 5 కోర్టు ఆర్డర్స్ తీసుకొచ్చానని,కోర్టు ఆర్డర్లు ఉన్నంతవరకూ ఎవరూ స్టీల్ ప్లాంట్ అమ్మలేరని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ కోసం కోర్టులో పోరాడుతుంటే ఎందుకు కౌంటర్ వెయ్యడం లేదో బాబు, పవన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ ప్యాకేజ్ స్టార్ లాగా అమ్ముడుపోయాడని, కాపులందరూ పవన్ కళ్యాణ్ చిరంజీవి లను వెలివేయాలని పిలుపునిచ్చారు. వీరందరూ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి గెలిచారని, తాను ప్రాక్టికల్ గా చూపించానని తెలిపారు. ఎన్నికల్లో మూడు లక్షల ఓట్లు రావలసిన ఎంపీ భరత్ కు తొమ్మిది లక్షల ఓట్లు ఎలా వచ్చాయని అడిగారు. అమెరికాలో ప్రజాస్వామ్యం ఉందని, భారతదేశంలో లేదని ఆయన ఎద్దేవా చేశారు. వేల కోట్ల అప్పులు చూపించి, లక్షల కోట్ల విలువైన స్టీల్ ప్లాంట్ ను ఏ విధంగా కార్పొరేట్లకు అప్పగిస్తారని ప్రశ్నించారు. గంగవరం పోర్టుని జగన్ అమ్మేసారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి స్టీల్ ప్లాంట్ ను అమ్మేస్తున్నారని, స్టీల్ ప్లాంట్ ను కాపాడి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక హెూదా తీసుకురాలేదని, నెలకు రూ.15 వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ జీరో క్రెడిబిలిటీ కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ప్రధాని మోడీ కూడా అన్ని హామీల అమలులో ఫెయిల్ అయ్యారని విమర్శించారు.దావోస్ కి వెళ్లి చంద్రబాబు ఏమి సాధించారని, ఖాళీ చేతులతో వచ్చారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుని మళ్ళీ జైల్ లో పెట్టి పవన్ కళ్యాణ్ ను సీఎం చెయ్యాలని బీజేపీ చూస్తుందని ఆరోపించారు. చంద్రబాబును తప్పించి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేయాలని బిజెపి కుయుక్తులు పన్నుతుందని అన్నారు. చంద్రబాబు పేరుకే ముఖ్యమంత్రి అని, అసలైన సీఎం పవన్ కళ్యాణ్ అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీలను మైనార్టీలను ఫూల్స్ చేస్తుందని మండిపడ్డారు. బీసీలకు అన్యాయం చేసిన వారిని మనం గ్రామాల్లోకి రానివ్వకూడదని, ఆర్ కృష్ణయ్య లాంటి వారు ఉన్నంత వరకు బీసీలకు న్యాయం జరగదన్నారు. సిగ్గులేని నాయకులు రాష్ట్రాన్ని ఏలుతున్నారని, చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ ని విమర్శించారు. పవన్ కళ్యాణ్,చిరంజీవి, చంద్రబాబు నాయుడు బిజెపి ప్యాకేజ్ స్టార్ లు కాదా అని ప్రశ్నించారు. మోడీ, చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు దేశానికి రాష్ట్రానికి అవసరం లేదని స్పష్టం చేశారు.

## ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు



**ప్రతిపాడు,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి పార్టీల తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు సత్య ప్రభ రాజా కోరారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఎమ్మెల్సీ ఎన్నికలకు పనిచేసే విధానం, ఓటింగ్ సరళి,ఓటింగ్ ప్రాధాన్యత క్రమం,ఓటర్ల వివరాల సేకరణ,ఎన్నికల ప్రచార నిర్వహణ వంటి అంశాలుపై నియోజవర్గ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో తనని గెలిపించాలని,తన గెలుపు కోసం కూటమి శ్రేణులు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ రాజశేఖర్ విజయం తథ్యం అన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజక వర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు మరియు ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు క్రీడా స్ఫూర్తి నింపిన యుఆర్టిపి రాష్ట్ర నాయకురాలు




**నిజామాబాద్, జనవరి: 24(ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో శుక్రవారం రోజు ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి జర్నలిస్టులకు క్రీడా స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జర్నలిస్టులు ఆడబోయే క్రికెట్ పోటీలకు తన వంతుగా రూ.10వేలు సహకారం అందజేయనున్నట్లు తెలిపారు.క్రికెట్ పోటీ ఆడే రోజు ప్రెస్ క్రీడాకారులకు భోజన సదుపాయాన్ని నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. అందుకు కృతజ్ఞతగా ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షు డు నెమలి ప్రశాంత్, నవనాతపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్ లు మాట్లాడుతూ,అడగకుండా సహృదయంతో పాత్రికేయ సోదరులకు క్రీడా స్ఫూర్తినీ నింపుతూ సహాయ సహకారాలు అందజేయడానికి ముందుకు వచ్చి న యుఆర్టిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు అరుణజ్యోతి కి జర్నలిస్టుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మోడల్ స్కూల్లో 6వ తరగతిలో చేరుటకు నోటిఫికేషన్ విడుదల

**నాంపల్లి జనవరి 24(ప్రజాక్షేత్రం)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 194 మోడల్ స్కూల్ లలో 6వ తరగతిలో చేరుటకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది.
అర్హత: 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రవేశం పొందవచ్చు. అప్లై చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.అప్లై చేయు విధానం: మీకు దగ్గరలో ఉన్న మీసేవ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి.

%https://telanganams .cgg.gov.in/3 ?

అప్లై చేయుటకు కావలసినవి: విద్యార్థి ఫోటో, విద్యార్థి ఆధార్ కార్డ్, విద్యార్థి సంతకం.దరఖాస్తు రుసుము : ఓసి విద్యార్థులకు 200 రూపాయలు, వికలాంగులు, బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయలు. దరఖాస్తు ప్రారంభ తేదీ : 06-01-2025 దరఖాస్తు చివరి తేదీ : 28-02-2025 హాల్ టికెట్లు విడుదల తేదీ : 01-04-2025 ప్రవేశ పరీక్ష తేదీ ఆరవ తరగతి : ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.పరీక్ష తేదీ ఏడవ తరగతి నుండి పదవ తరగతి : మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు.ప్రవేశ పరీక్ష కేంద్రం వివరాలు: మండలంలోని పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.ప్రవేశ పరీక్ష ఓఎంఆర్ విధానంలో ఉంటుంది. మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారుఆరవ తరగతి ప్రవేశం కోసం రాసే విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, %జుఋూ%, గణితం నుండి ప్రశ్నల : వస్తాయి. మొత్తంగా 100 ప్రశ్నలకు వంద మార్కులు ఉంటాయి. తెలుగు నుండి 25 ప్రశ్నలు 25 మార్కులు, ఇంగ్లీష్ నుండి 25 ప్రశ్నలు 25




మార్కులు, పరిసరాల విజ్ఞానం (%జుఋూ%) నుండి 25 ప్రశ్నలు 25 మార్కులు, గణితం నుండి 25 ప్రశ్నలు 25 మార్కులు ఉంటాయి ఏడు నుండి పదవ తరగతి ప్రవేశం కోసం రాసే విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం నుండి ప్రశ్నలు వస్తాయి మొత్తంగా 100 ప్రశ్నలకు వంద మార్కులు ఉంటాయి ఇంగ్లీష్ నుండి 25 ప్రశ్నలు 25 మార్కులు, గణితం నుండి 25 ప్రశ్నలు 25 మార్కులు, సామాన్య శాస్త్రం నుండి 25 ప్రశ్నలు 25 మార్కులు, సాంఘిక శాస్త్రం నుండి 25 ప్రశ్నలు 25 మార్కులుఉంటాయి

**మోడల్ స్కూల్స్ ప్రత్యేకతలు:**

1. విద్యార్థులందరికీ ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య 2. ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ
3. విద్యార్థులకు ఉచిత యూనిఫార్మ్ ఇవ్వబడును 4. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉచిత మధ్యాహ్న భోజనం
5. వందమంది బాలికలకు ఉచిత హాస్టల్ వసతి 6. సైన్సు మరియు కంప్యూటర్ ల్యాబ్స్ లైబ్రరీ మరియు స్పోర్ట్ ఫెసిలిటీ
7. పోటీ పరీక్షలకు ఉచిత విద్యా బోధన ఇవ్వబడును

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ముదునూరి




**ప్రత్తిపాడు జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గంముదునూరి మురళీకృష్ణం రాజు ఆధ్వర్యంలో కమిటీ వారు నిర్వహించినటువంటి కాకినాడ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ మొదటి విజేతగా నిలిచిన ఓమ్మంగి టీంను అభినందించి మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్, షీల్డ్, మరియు రూ.10 వేలు, అలాగే రెండో విజేతగా నిలిచిన ధర్మవరం టీంను అభినందించి వారికి బహుమతిగా సిల్వర్ మెడల్, షీల్డ్, మరియు రూ.7వేలు,మూడవ విజేతగా నిలిచిన గర్జనపూడి టీంను అభినందించి బహుమతిగా బ్రౌన్ మెడల్, షీల్డ్ మరియు రూ.5 వేలు బెస్ట్ రైడర్ ఓమ్మంగి నరేష్, బెస్ట్ డిఫెండర్ ధర్మవరం సాయి,బెస్ట్ ఆల్ రౌండర్ ధర్మవరం కొల్లుబోయిన విష్ణు స్పెషల్ షీల్డ్స్ అందజేసిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఊ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు.ఈ కార్యక్రమానికి రెండవ ప్రైస్ కమిటీ సభ్యులు,మూడవ ప్రైస్ పల్ల రాజు బాబు, మరియు మొదటి ప్రైజ్, మెడల్స్, మూడు స్థానాల షీల్డ్స్ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ రూపంలో శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత క్రీడా రంగాల్లో ఉత్తీర్ణత సాధించాలని, మన క్రీడలు ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ యువత కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంత సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు,ఎంపీటీసీ 1 జువ్వల బాబులు,ఎంపీటీసీ 3 నానీపల్లి చంటి,వైస్ సర్పంచ్ బొల్ల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందకుండా అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు

- పది సంవత్సరాలు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వం బిఆర్ఎస్
- పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వా ధ్యేయం
- రాచకొండ లింగస్వామి ఐఎన్టీయుసి జిల్లా సహాయ కార్యదర్శి




**సంస్థాన్ నారాయణపురం, జనవరి 24 (ప్రజా క్షేత్రం):**

గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఎటువంటి లబ్ధి చేకూరేటటువంటి పథకాలు అమలు చేయకపోగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేదలకు చేరకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అని ఐఎన్టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని డబుల్ బెడ్ రూమ్లు ఇస్తామని ఆశ చూపి ఇవ్వలేనటువంటి ప్రభుత్వం గత ప్రభుత్వం అని, రైతుబంధు పేరుతో గుట్టలకు రోడ్లకు లేఔట్లకు డబ్బులు పంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, పేదలపై ప్రేమ ఉంటే పది సంవత్సరాలలో దళిత బంధు బీసీ బందు పథకాలను ఏ గ్రామసభల ద్వారా అమలు చేశారో చెప్పాలని గ్రామ సభలు నిర్వహించకుండా గత ప్రభుత్వంలో దళిత బంధు, బీసీ బందు బిఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు.దళితులకు మూడెకరాల భూమి అని దళితులను మోసం చేశారని మరియు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని సామాన్య నిరుపేదలను పట్టించుకోని ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అనే కొత్త పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చి భూమిలేని పేదలకు ఎంతో న్యాయం చేస్తుంటే తట్టుకోలేక పోతున్నారని ఇలాంటి ఆలోచన గత ప్రభుత్వానికి ఎందుకు రాలేదని వారు ప్రశ్నించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందకుండా అడ్డుకోవడం సరికాదని ఇప్పటికైనా వారి ధోరణి మారకపోతే ప్రజలే వారిపై తిరగబడే రోజు దగ్గర్లోనే ఉంది అని వారు అన్నారు.

## శుక్రవారంతో ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

**నిజామాబాద్,జనవరి 24(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండలం మిర్ధపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు.ఆర్డీవో రాజాగౌడ్ మాట్లాడుతూ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు జాబితా, రేషన్ కార్డుల జాబితా గురించి గ్రామసభలో ప్రజల సమక్షంలో చదివి వినిపించడం






జరిగిందని అన్నారు.ఇంకా ఎవరైనా జాబితాలో పేరు లేనివారు మండలలో ప్రజాపాలన దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్,ఆలూర్ తహసిల్దార్ యం రమేష్,ఏవో రాంబాబు,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నీతీష్,మీర్ధపల్లి సెక్రెటరీ నవీన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో ప్రారంభమైన అడ్మిషన్లు



**వలిగొండ,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల అండ్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరుగుచున్నవని ఆ పాఠశాల గంద్ర శ్రీకాంత్ తెలిపారు.అడ్మిషన్ లో భాగంగా శుక్రవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట గ్రామంలోని మైనారిటీల విద్యార్థుల ఇంటి దగ్గరకు వెళ్లి వారి ఆధార్ కార్డ్, ఫోటో,బోనఫైడ్ తీసుకొని ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు.

## శుద్ధ జలంతో ఆరోగ్యం పదిలం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి జనవరి 24(ప్రజాక్షేత్రం):**

శుద్ధ జలం తాగితే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం రాత్రి కంగన్ వాటర్ డివైస్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. కంగన్ వాటర్ అనేది నేడు మార్కెట్ లో అత్యధికంగా ప్రచారంలోకి వచ్చిందని దానివల్ల షుగర్ బీపీ థైరాయిడ్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రుణాలు అదుపులో ఉంటాయని తెలియడంతో ఆయన తమ కార్యాలయంలో ఏర్పాటు చేయించారు. విధి నిర్వహణలో ఉండే పోలీసు సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు కంగన్ వాటర్ డివైస్ ను తమ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కంగన్ వాటర్ అడ్వైజర్ పానుగంటి రామేశ్వరరావు మాట్లాడుతూ జపాన్ దేశానికి చెందిన కంగన్ వాటర్ డివైస్ వల్ల పైన పేర్కొన్న దీర్ఘకాలిక రోగాలతో పాటు బరువు నియంత్రణలో ఉంటుందని మనిషి ఆయుష్షు కూడా పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సాయుధ దళాల ఏఎస్పి వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వరరావు, రిజర్వుడ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస కుమార్, అప్పలనాయుడు, ప్రొబేషనరీ ఎస్ఐ హిమబిందు, కంగన్ వాటర్ అడ్వైజర్స్ పలుస శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, సతీష్ కుమార్, శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నాన్పల్లి 189 సర్వే నెంబర్‌లో ఇన్ కోర రియల్టీ ప్రాజెక్టు

- నాలా కన్వర్షన్ అయిన భూమికి రైతు భరోసా
- వ్యవసాయ అధికారులు వెంటనే నిలిపివేయాలి./

**కొండాపూర్,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 189 లో దాదాపు 30 ఎకరాల పైగా భూమి ఇన్ కోర రియల్టీ ప్రాజెక్టు పేరున వెంచర్ ఏర్పాటుకు అగ్రికల్చర్ ల్యాండ్‌ను నాన్ అగ్రికల్చర్ గా మార్చారు. మనసాన్పల్లి గ్రామసభలో వ్యవసాయ విస్తీర్ణ అధికారిని గ్రామస్తులు ప్రశ్నించగా రెవెన్యూ అధికారులు మాకు 189 ఎలాంటి సమాచారం ఇవ్వలేదని తెలుసుకొని నాలాకన్వర్షన్ అయినట్లు ఉంటే తప్పకుండా రైతు భరోసా రాకుండా చేస్తామని అన్నారు. మండల వ్యవసాయ అధికారులు వివరణ అడగగా రెవెన్యూ అధికారుల నుండి సమాచారం సేకరించి తప్పకుండా రైతు భరోసా రాకుండా నిలిపివేస్తామని గొల్లపల్లి గ్రామ సభలో తెలిపారు .రెవెన్యూ అధికారులు నాలా కన్వెన్షన్ అయిన భూమిపై వ్యవసాయ అధికారులకు స్పష్టమైన క్లారిటీ ఎందుకు ఇవ్వలేరో తెలియని పరిస్థితి నెలకొంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- పంటలు సాగు చేసే భూములకే రైతు భరోసా
- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
- గుంతపల్లి గ్రామసభకు హాజరైన కలెక్టర్





**కొండాపూర్,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండల పరిధిలోని గుంతపల్లి లో జరిగిన గ్రామసభ కు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన ఇల్లు లేని నిరుపేద ప్రజలకు మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్లు మంజూరు కాలేదని, రేషన్ కార్డు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకొని వారు మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి అంశమ పథకాలు అందించడం కోసం 15 రోజులుగా అధికారులు జరిపారని సర్వేలో అధికారుల సేకరించిన వివరాలను గ్రామసభలు చర్చించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరం ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.రైతు భరోసా కింద ప్రతి పంట ప్రభుత్వ ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రెండు పంటలకు రూ.12 వేల ఇవ్వనున్నట్లు తెలిపారు. పంటలు సాగుచేసిన భూములకే రైతు భరోసా అందుతుందన్నారు. రియల్ ఎస్టేట్ భూములకు,బీడు భూములకు రైతు భరోసా ఇవ్వమని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ తాసిల్దార్ అనిత,ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ఐ మహాదేవ్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అనంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, అధికారులు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్





**నారాయణపురం,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

యదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి జనగాం ప్రీమియర్ లీగ్ సీజన్ 2 కబడ్డీ పోటీలను బిఆర్ఎస్ నాయకులు గుడిమల్కాపూర్ మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యం తోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్రి నర్సింహ,గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్ జనగాం ప్రిమియరి లీగ్ సీజన్ 2(జేపీల్) వ్యవస్థాపకులు బైకని సైదులు,బిఆర్ఎస్వై మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్,నాయకులు గడ్డం ముత్యాలు, తండ యాదయ్య,గడ్డం అంజయ్య,గడ్డం స్వామి,అనిల్,సాయి కుమార్,ఈశ్వర్,సుక్క కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో హెల్మెట్ ధరించడం పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పోలీస్ అధికారులు








**నంద్యాల,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

జనవరి 24 ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ ఆదేశాలమేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నిబంధనలు మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మోటర్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించడం వలన కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్బంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ వాహనచోదకులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలా హెల్మెట్ ధరించి వాహనం నడపడం వల్ల కళ్ళలో దుమ్ము దులి పడకుండా రక్షణగా ఉండటమే కాకుండా అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మద్యం సేవించి గాని మరియు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం కానీ చేయకూడదు.మొబైల్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ మరియు ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి చేయకూడదాని ఎవరైనా పోలీసుల మాటలను వినకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేసినారు.కావున ప్రజలందరూ ట్రాఫిక్ నిబందనలు పాటించి సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## అనకాపల్లి జిల్లాలోని జాతీయ రహదారుల విస్తరణ

- ఎంపీ సి.ఎం.రమేష్



**అనకాపల్లి,జనవరి 24(ప్రజాక్షేత్రం):**

ఇటీవల జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో డిశెంబర్ 3న లోక్ సభ 377 నిబంధన కింద ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ చర్చించిన "అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఉన్న జాతీయ రహదారుల విస్తరణ, నిర్వహణ" అంశాన్ని పరిశీలించడం జరిగిందని కేంద్ర రోడ్ రవాణా, జాతీయ రహదారుల శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ తమ్టా లేఖ వ్రాశారని ఎంపీ తెలిపారు. విశాఖపట్టణం నగరం నుంచి వెళ్లే జాతీయ రహదారి (ఎన్ హెచ్-16) లోని ఒక విభాగం 732.200 కి.మి. నుండి 741.256 కి.మి. అనకాపల్లి జిల్లాలో రోడ్ రవాణాకు అనుకూలమైన స్థితిలో ఉందని, ఈ రహదారులన్నీ క్రమం తప్పకుండా నిర్వహణలో ఉంటాయని, ఈ విభాగంలో ఓవర్ లే పనులు కూడా ప్రారంభమై తొమ్మిది కిలో మీటర్ల రహదారి ఒకవైపు పూర్తి చేయడం జరిగిందని, జనవరి నెలాఖరులోపు మిగిలిన పనులు పూర్తయ్యే అవకాశం ఉందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారని, ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి శ్రీ అజయ్ తమ్టా కు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పెళ్లాయి పిల్లలైనా రేషన్ కార్డులు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం
- నేడు కూడా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వచ్చు
- టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కొండాపూర్,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించారు. గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా లిస్టులో ఉన్న పేర్లు చివరి పేర్లు కావాని ముఖ్యంగా నిరుపేదలకు మొదటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఇదివరకు ఉన్న ప్రభుత్వం ఇంట్లో ఒకరికె పెన్షన్ ఇచ్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంట్లో అర్హులైన వారందరికీ పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మ భరోసా, కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఎవరికైనా రాకపోతే అర్హులైన వారిని గుర్తించి అందరికీ న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు , పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి,మండల జనరల్ సెక్రెటరీ నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు సిద్దిపేట జిల్లాలో డప్పుల ర్యాలీకి మాదిగలు తరలిరండి..



-ముక్కెర సంపత్ కుమార్ మాదిగ

**సిద్దిపేట జనవరి 24(ప్రజాక్షేత్రం)**

:లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయుట కోసం సిద్దిపేటలో జరిగే సన్నాహక ర్యాలీకి హుస్నాబాద్ నియోజకవర్గ మాదిగలంతా అధిక సంఖ్యలో కదలాలని రాష్ట్ర కమిటీ మెంబర్, ఎంఈఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటాన్ని పరిగణనలోకి తీసుకుని, సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయడం కోసం కృష్ణన్న నాయకత్వంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని వచ్చేనెల 7న నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఓకే అన్న నేను కాల్ చేస్తా శని వారం రోజున సిద్దిపేటలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారని అన్నారు. కావున హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కెర సంపత్ కుమార్ మాదిగతో పాటు, ఎమ్మార్పీఎస్ జిల్లా జిల్లా నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, హుస్నాబాద్ మండల అధ్యక్షులు కొలుగూరి అశోక్ మాదిగ, అక్కన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల శ్యామ్ మాదిగ, జన్నే రవి మాదిగ, నాయకులు గడిపే ప్రసాద్ మాదిగ, కొంద్ర రమాదేవి మాదిగ, చెప్యాల శ్రీదేవి మాదిగ, బత్తుల దిలీప్ మాదిగ, వెంకటనారాయణ మాదిగ, జాల సురేష్ మాదిగ, గబ్బెట రామచంద్రం మాదిగ, చుంచు ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండి పై ప్రతిష్టించాలి



**వలిగొండ,జనవరి 24 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆలు పెరగని పోరాటాలు చేసి హత్య చేయబడిన తెలంగాణ కోకిల బెల్లి లలిత స్తూపాన్ని హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని తెలంగాణ ఉద్యమ కారులు జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి డిమాండ్ చేశారు.ఆయన శుక్రవారం రోజున బెల్లి లలిత కుటుంబాన్ని బెల్లి కృష్ణను కలిసి వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.

## బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారత రత్న కర్పూరీ ఠాకూర్,101వ, జయంతి వేడుకలు


- భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు



**సిద్దిపేట జనవరి 24(ప్రజాక్షేత్రం):**

సిద్దిపేట జిల్లా (హుస్నాబాద్ భార్గవాపురం అసెంబ్లీ నియోజకవర్గం / కోహెడ మండలం ) బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న కర్పూరీ ఠాగూర్ 101వ, జయంతి వేడుకలు భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ. ఆర్. ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం వారి చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ...ప్రస్తుత సమయంలో బీసీ జనాభా ప్రతిపాదికనా రావలసిన న్యాయమైన వాటా కోసం ఉద్యమాలు ఉవ్వెత్తున జరుగుతున్న తరుణంలో గతంలో అణగారిన కులాల సామాజిక న్యాయం కోసం తన శక్తి యుక్తులను ధారపోసి చివరకు సాధించి అధికారాన్ని చేపట్టి బీసీ కుల వర్గాలకు ఆదర్శనీయులైన మహనీయుడు కీర్తిశేషులు ఒక సాధారణమైన నాయి బ్రాహ్మణ (మంగలి) కులంలో జన్మించిన కర్పూరి ఠాగూర్, చరిత్ర ప్రతి ఒక్క బీసీ వాదాన్ని ముందుకు తీసుకుపోతున్న ప్రతి బీసీ ఉద్యమకారులు ఆ మహనీయుని చరిత్రను తెలుసుకొని ఆయుధంగా మలుచుకొని ముందుకు పోవాలని కోరుకుంటూ ఆ మహనీయుని చరిత్ర వెలుగులో తీసుకొద్దాం ఇది మన బాధ్యత, మన కులంలో జననాయక్ కర్పూరిఠాకుర్ సేవలు గుర్తించి భారత ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కరం భారతరత్న ఇవ్వడం ఘన మైన నివాలి అని, వారి స్ఫూర్తితో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని అన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం డ్రైవర్స్ డే సందర్భంగాఆర్టీసీ డ్రైవర్లకు సంఘీభావం ప్రకటించిన:ఎమ్మెల్యే మేఘా రెడ్డి




**వనపర్తి జనవరి 24(ప్రజాక్షేత్రం):**

ఆర్టీసీలో బస్సుల్లో ప్రయాణం చేయడం అందరికీ సురక్షితమని ఎమ్మెల్యే మేగారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి ఆర్టీసీ డిపోకు చేరుకొని ఆర్టీసీ బస్సు డ్రైవర్లందరికీ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ తరపున డిపో మేనేజర్ వేణుగోపాల్ ఇతర సిబ్బంది శుక్రవారం ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలిశారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడనని, సురక్షితమైన డ్రైవింగ్ చేస్తానని, మద్యం సేవించి బస్సును నడపనని, రోడ్డు భద్రత లో తన వంతు పాత్ర పోషిస్తానని ప్రత్యేకంగా తయారు చేయించిన బ్యానర్ పై ఎమ్మెల్యే సంతకం చేసి డ్రైవర్లకు సంఘీభావం ప్రకటించారు.

## ఆడపిల్లలు సమాజానికి మణిహారాలు

- ఆడపిల్లలు దేశానికి గర్వకారణం..
- ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజావేదిక వలస సుభాష్ చంద్రబోస్



**సిద్దిపేట జనవరి 24(ప్రజాక్షేత్రం):**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ చిన్నారి బాలికలచే బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముదుగంటి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ బాలికలు ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నారి బాలికలకు బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఆడపిల్లలు సమాజానికి మణిహారాలని పేర్కొన్నారు ఆడపిల్లలు పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం  ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు ఆడపిల్లలు దేశాన్ని గర్వ కారణం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నగేష్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కోతి యాదగిరి, పాల్గొన్నారు

## దక్కన్ చాయ్‌ను ప్రారంభించిన పామేన భీమ్ భరత్



**మొయినాబాద్ జనవరి 24(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన దక్కన్ చాయ్ పాయింట్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ ఘనంగా ప్రారంభించారు. భీమ్ భరత్ మాట్లాడుతూ ముందుగా చిన్న వయస్సులోనే స్వయం ఉపాధి పైన ద్రుష్టి పెట్టి తమ కాళ్ళ పైన నిలబడాలనే ఆలోచన చాలా గొప్పదని స్టాల్ యజమానులు కోడిదుట్టి ప్రేమ్ కుమార్ మరియు సాయి ని అభినందించారు, నేటి సమాజంలో ఉన్న యువకులకు ఇలాంటి వారే ప్రేరణ అని తెలిపారు. ఇంకా స్టాల్ కి వచ్చే వారికి నాణ్యతతో కూడిన భోజనాన్ని మరియు పానీయాలను అందించాలని, నాణ్యతలో ఏ మాత్రం లోపం జరగకుండా చూసుకొని ఇంకా జీవితంలో అనేక గొప్ప మైలురాలను చేరుకోవాలని వారిని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో భీమ్ భరత్ అభిమానులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శక పాలన కోసమే ప్రజా పాలన గ్రామసభలు

- అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి జనవరి 24(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజాపాలనను అందించడమే లక్ష్యంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలను గ్రామ  గ్రామాన నిర్వహిస్తుందని... ఈ గ్రామసభల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని  వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి  పేర్కొన్నారు. వనపర్తి జిల్లా గోపాల్పేట





మండలం ఏదుట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదని గ్రామాలలోని నిరుపేదలకు పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు గాని ఇండ్లు ఇవ్వలేదని,  నేడు నిర్వహించే గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని, దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని  ఎవ్వరు కూడా నిరాశ నిస్పృహలకు లోను కావద్దని తెలిపారు. అధికారులు సైతం దరఖాస్తు దరఖాస్తు చేసుకునే నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రజలెవరు ఆత్రుత చెందాల్సిన అవసరం లేదని  సూచించారు. కార్యక్రమంలో  గోపాల్పేట, రేవల్లి, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు  అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ అమ్మకం రద్దు, సొంతగనులు కేటాయింపు, సెయిల్‌లో విలీనం చేస్తూం

- ప్రధానితో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రకటన చేయించాలి.
- సిపిఎం పోస్టర్ ఆవిష్కరణ

**విశాఖపట్నం,జనవరి 24(ప్రజాక్షేత్రం):**

కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మ భీమవరంలో మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదని చెప్పారు. ఇది పాత ప్రకటన తప్ప కొత్తదేమీకాదు. కేంద్ర మంత్రివర్గం 2021 జనవరి 27న విశాఖ ఉక్కును నూరుశాతం స్ట్రాటజిక్ సేల్  పేరున ప్రైవేటీకరిస్తున్నట్లు ప్రకటించింది. ఇదే మంత్రివర్గం ఈ నిర్ణయాన్ని రద్దుచేస్తూ ప్రకటన చేయాలని,కేంద్ర మంత్రి ప్రకటన చేయించాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తెలిపారు. శుక్రవారం జగదాంబ దరి ఎన్.పి.ఆర్.భవనంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్‌మీట్‌లో స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలని,అమ్మకపు నిర్ణయం వెనక్కు తీసుకోవాలని,సెయిల్‌లో విలనీం చేయాలని, నిర్వాశితులకు ఉద్యోగాలు ఇవ్వాలని,ఆఫీసర్లు, పర్మినెంట్,కాంట్రాక్ట్ కార్మికులకు జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని,కార్మికుల తొలగింపును నిలిపివేయాలని,టిడిపి, జనసేన,బిజెపి కూటమి ప్రధానమంత్రితో ఈ ప్రకటన చేయించాలనే డిమాండ్లతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. దీనిలో జగ్గునాయుడు మాట్లాడుతూ కేంద్ర బిజెపి మంత్రి చెప్పినమాటలే చెబుతున్నారని, స్టీల్‌ప్లాంట్‌ను అమ్మడం లేదని మోడీ గారితో ప్రకటన చేయించితే మంత్రి మాటలకు విలువఉంటుందన్నారు. ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఒక పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజీ 11440 కోట్లు అని మంత్రి శ్రీనివాసవర్మ అన్నారు. ఈ ప్యాకేజీని సిపిఎం స్వాగతిస్తున్నది. అదే సందర్భంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్టీల్‌ప్లాంట్ 54వేల కోట్లు భారీ ఆదాయాన్ని ఇంతవరకు సమకూర్చిన విషయాన్ని మంత్రి గుర్తించాలన్నారు. కేంద్ర ఇచ్చిన ప్యాకేజీకి విశాఖ ఉక్కు వేలకోట్ల రూపాయలు రిటన్ గిఫ్ట్ ఇస్తుందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ 30వేల కోట్లు భారీ అప్పులు నష్టాలు ఉన్నాయని,దీనిని లాభాల బాట పట్టించేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. దీనికి కారణం ఆయన ఎందుకు ప్రకటించలేదు? ఈ అప్పులకు, నష్టాలకు కారణం కేంద్ర ప్రభుత్వం. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ స్టీల్‌ప్లాంట్‌లకు సొంత గనులు కేటాయించారు. నిర్మాణం కాని ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయింపుకు కేంద్రం, ముఖ్యమంత్రి ఆరాటపడుతున్నారు. విశాఖ ఉక్కు గురించి ఎందుకు అడగడం లేదో మంత్రి సమాధానం చెప్పాలి. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు లేక ప్రతి ఏటా 30వేల కోట్ల రూపాయల అదనపు ఉత్పత్తి ఖర్చు అవుతోంది. సొంతగనులు కేటాయిస్తేనే లాభాల బాట పడుతుంది. మంత్రి సొంతగనులు సాధించాలి.




స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేసుకోవడానికి సెయిల్ ఒప్పుకోవడం లేదని మంత్రి ప్రకటన చేసారు. ఇది హాస్యాస్పదం. కేంద్రం మాట సెయిల్ వింటుందా? సెయిల్ మాట కేంద్రం వినాలా? అని ప్రశ్నించారు. సమస్యను పక్కదారి పట్టించడానికి మంత్రి ఇటువంటి ప్రకటనలు చేస్తే మోసపోయేందుకు కార్మికులు, ప్రజలు సిద్ధంగా లేరు. విశాఖ ఉక్కును మంత్రి సెయిల్‌లో విలీనం చేయించాలి. కేంద్రప్రభుత్వమే చట్టాలను ఉల్లంఘిస్తే కార్మికులకు రక్షణ ఎక్కడ ఉంటుంది. గత సంవత్సరం అక్టోబరు నుండి విశాఖ ఉక్కు ఆఫీసర్లు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు సగం జీతమే ఇస్తున్నారు. ఇది చట్ట విరుద్ధం. వీరికి వెంటనే జీతాల బకాయిలు చెల్లించాలి. సంస్థను అభివృద్ధి చేస్తామని ఒకవైపు ప్రకటిస్తూ మరోవైపు సిఐఎస్ఎఫ్ సిబ్బందిని భారీగా తగ్గించి, అగ్నిమాపక యంత్రాంగాన్ని ప్రైవేట్‌పరం చేసి ప్లాంట్‌ను ప్రమాదంలోకి నెడుతున్నారు. మాజీ ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్సుకు కోతలు పెట్టి 30శాతం భారం వేస్తున్నారు. ఇలా అన్ని రూపాల్లోనూ కేంద్రం చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. పై వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించేందుకు లక్షలాది కరపత్రాలు,పోస్టర్లు ముద్రించి ప్రజల్లోకి విస్తృతంగా క్యాంపెయిన్ చేస్తున్నట్లు జగ్గునాయుడు స్పష్టంచేసారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.గంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ అధిపతులకు ప్రజల సంపదను దోచిపెట్టే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్‌లో వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చేసి ప్రైవేట్‌రంగం వలన రాష్ట్రాభివృద్ధి సాధించలేమన్నారు. గతంలోనూ నిర్వహించిన పారిశ్రామిక సమ్మిట్లులోనూ ప్రకటనలు తప్ప ఆచరణలో కొత్తపరిశ్రమలు ఏర్పాటు, అదనపు ఉపాధి సాధించినది లేదన్నారు. టిడిపి,జనసేన, బిజెపి కూటమి నేతలు విశాఖ ఉక్కును ప్రభుత్వరంగంలో రక్షించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బి.గంగారావు,బి.పద్మ, ఆర్.కె.ఎస్.వి.కుమార్, వి.కృష్ణారావు,బొట్టా ఈశ్వరమ్మలు పాల్గొన్నారు.

## ఈనెల 26న వికారాబాద్‌కు ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ రాక...

- ఫిబ్రవరి 7న హైదారాబాద్‌లో లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శన
- ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ...

**వికారాబాద్ జనవరి 24(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఫిబ్రవరి 7న హైదారాబాద్ కేంద్రంగా జరగ నున్న లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన విజయవంతానికై... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సన్నాహక సదస్సు, డప్పుల ప్రదర్శన జరుగుతున్న సందర్భంగా వికారాబాద్ జిల్లాలో కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించనున్నారని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ, వికారాబాద్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పి.ఆనంద్ మాదిగ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు  రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్రాలకు



హక్కు ఇచ్చాక కూడా కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు ఆ ప్రయత్నాన్ని వాళ్ళు వెంటనే ఆపుకోవాలని హెచ్చరించారు. వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని అన్నారు కచ్చితంగా వర్గీకరణ సాధించి తీరుతామని అన్నారు ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 26న వికారాబాద్ జిల్లాలో సన్నాహక సదస్సు నిర్వహించనున్న మన్నారు ఈ సన్నాహక సదస్సు కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా వస్తున్నారు. అని అన్నారు కాబట్టి వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని మండలాల మాదిగ మరియు ఉప కులాల ప్రజలు, సామాజిక న్యాయన్ని సమర్థించే ప్రతి ఒక్కరూ, వివిధ పార్టీల్లో వున్న మాదిగలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయగలరని కోరారు ఈ సమావేశంలో జిల్లా  ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు మధు మాదిగ, అనిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఘర్ వాపస్

- సనాతన ధర్మ గూటికి చేరిన దళిత కుటుంబం
- మాల, మాదిగ అనే భేదం లేనిదే సనాతన ధర్మం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 24( ప్రజాక్షేత్రం):**

గురువారం సాయంత్రం దోమ మండలంలోని దాదాపూర్ హనుమాన్ ఆలయం దగ్గర ఘర్ వాపస్ ప్రోగ్రాం  నిర్వహించడం జరిగింది. గుండాల్ గ్రామానికి చెందిన  దళితులు మ్యాతరి మహేష్, మ్యాతరి లక్ష్మి అనే దంపతులు క్రిస్టియన్ మతాన్ని వీడి హిందూ మతాన్ని బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, ధార్మిక్ సెల్ వారి ఆధ్వర్యంలో స్వీకరించడం జరిగింది. ధార్మిక్ సెల్ కార్యకర్త కాశయ్య గౌడ్ కు ఈ కుటుంబాన్ని ఎన్నో రోజులుగా తెలుసు. గత సంవత్సరము శ్రీరామ అక్షంతలు పంచడం జరిగిన సందర్భంలో తనకు తెలిసిన వారైనా కూడా అక్షింతలను తీసుకునే వెంటనే పారేయడం జరిగింది. అది గమనించిన కాశయ్య గౌడ్ వారిని ప్రేమతో ఆప్యాయంగా పలకరిస్తూ మ్యాదరి మహేష్ భార్య లక్ష్మి అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకొని తన సొంతంగా లక్ష రూపాయలు దాకా ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారికి మనోధైర్యాన్ని కల్పించాడు. మ్యాతరి లక్ష్మి అనారోగ్యం నుండి కోలుకొని ఆ కుటుంబము కాశయ్య గౌడ్ చేసిన సహాయమును గుర్తించి ఇంత మంచి వ్యక్తి చూపిన మార్గం ఏదైతే ఉందో ఆ సనాతన



ధర్మంను మళ్లీ నమ్ముకోవాలని హిందూ ధర్మం లోకి తిరిగి రావడం జరిగింది. ఆ దంపతులను శాలువాతో సన్మానించి హనుమాన్ గుడిలో వారిద్దరిని గర్భగుడిలోకి తీసుకువెళ్లి వారితోనే స్వామికి దీప దూప నైవేద్యం పెట్టించి గర్వాపసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అక్కడ వచ్చిన పెద్దలందరూ కాశయ్య గౌడ్ తన ధర్మం పట్ల తన కర్తవ్యాన్ని నిర్వర్తించడము గొప్ప కార్యక్రమం మరియు ధర్మ రక్షణ కోసం చేసిన గొప్ప సేవ అని, సమాజంలో ఉండే యువత కూడా కాశయ్య గౌడ్ ని ఆదర్శంగా తీసుకుని సనాతన ధర్మం లో ఉండే దళితులను పేదలను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ వారికి అండగా నిలిచి వారిని అన్యమతస్తుల ప్రలోభాల నుండి కాపాడాలని కోరడం జరిగింది. కాశయ్య గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ పోయిన సంవత్సరం తనకు  ధార్మిక్ సెల్లో సభ్యత్వం ఇచ్చి సన్మానించి ఇలాంటి కార్యక్రమాలకు ప్రోత్సహించడం జరిగింది. అందువల్లనే తాను ఈ పని చేయగలిగానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధార్మిక్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి , కన్వీనర్ మోహన్ రెడ్డి , జి శివరాజ్ , యాదగిరి , సుధాకర్ ఆచారి , విశ్వహిందూ పరిషత్  ఉపాధ్యక్షులు  రఘునాథ్ రెడ్డి , కోస్గి మండలం అధ్యక్షులు వెంకట్ రాములు , కోస్గి కార్యదర్శి రాజేందర్ , కోస్గి ఉపాధ్యక్షులు శ్రీ పాత్ , విశ్వహిందూ పరిషత్ వికారాబాద్ జిల్లా  ధర్మ ప్రచార ప్రముఖులు మహేందర్ జి , ఘనాపూర్ వెంకటయ్య, బుచ్చి రెడ్డి, కాశయ్య , మహేష్ , శ్రీకాంత్ పాల్గొన్నారు.